# ధాన్యం కొనుగోళ్ల వేగవంతంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి

**వెంట వెంటనే కొనుగోలు చేస్తూ మిల్లులకు తరలించాలని ఆదేశం.**

**రాత్రి వేళ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, అడిషనల్ కలెక్టర్.**

**లారీలు హమాలీల కొరత రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచన**



**కరీంనగర్:మే 08 (తెలంగాణ వాణి ప్రతినిది)** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు వేగవం తంగా జరిగేలా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కొనుగోళ్ల పరిస్థితినీ స్వయంగా తెలుసుకునేందుకు శుక్రవారం రాత్రి రంగంలోకి దిగారు. గంగాధర్ మండలం కురు క్యాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, గంగాధర మార్కెట్ యార్డ్ లో కొనుగోలు కేంద్రాన్ని పర్యవేక్షించారు. ఆయా కేంద్రాల నిర్వాహకులు రెవెన్యూ సివిల్ సప్లై అధికా రుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా హమాలీలు లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు ఎప్పుడు పడతాయో తెలియని పరిస్థితి ఉందని రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని సేకరించి తరలించాలని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న స్టోరేజ్ కేంద్రాల్లోనూ ధాన్యాన్ని నిల్వ చేయాలని సూచించారు. రైతులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు తరత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రతి సెంటర్లో అందుబాటులో ఉంచాలని ఏదైనా ఇబ్బందు లు ఉంటే రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులతో నూ మాట్లాడారు. మ్యాపింగ్ ప్రకారం ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే మహేశ్వర్ జిల్లా పౌర సరఫరాల అధికారి నర్సింగరావు పౌరసరఫరాల జిఎం రజినీకాంత్ తహసిల్దార్ రజిత అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో అడిషనల్ కలెక్టర్



చిరుమామిడి మండల కేంద్రంలో ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు. కొనుగోళ్ల వివరాలు ధాన్యం తరలింపు తదితర విషయాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టి మిల్లులకు తరలించాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.